# ప్రత్యేక పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ...

**- వార్డు ఇంచార్జ్ అరిగెల రాకేష్**



మెట్ పల్లి జనవరి 17 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ 15వ వార్డులో జరిగిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను శనివారం భారతీయ జనతా పార్టీ వార్డు ఇంచార్జ్ అరిగెల రాకేష్ పర్యవేక్షించారు గత కొన్ని రోజులుగా 15వ వార్డులో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగడం లేదని గుర్తించిన వార్డు బీజేపీ ఇంచార్జ్ అరిగెల రాకేష్ సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది వచ్చి ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులను చేపట్టారు మురికి కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించారు వార్డులో పలు కాలనీల్లో రోడ్డుపై పడి ఉన్న బండరాళ్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు కాగా పారిశుద్ధ్య పనుల నిర్వహణకు సహకరించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన వార్డు బీజేపీ ఇంచార్జ్ అరిగెల రాకేష్ మున్సిపల్ సిబ్బందికి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగుల రంజిత్ కురుమశెట్టి జనార్ధన్ దడివె నితిన్ ప్రజలు పాల్గొన్నారు

# ఖరారైన రిజర్వేషన్లు మొదలైన రాజకీయ వేడి...

జగిత్యాల జనవరి 17 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కీలకమైన వార్డు రిజర్వేషన్ జాబితాను అధికారులు శనివారం ఖరారు చేశారు ఈ జాబితా విడుదలతో పట్టణ రాజకీయాల్లో హడావిడి మొదలైంది ముఖ్యంగా మహిళలు బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు కేటాయించిన రిజర్వేషన్ల పై ఆశా వాహుల్లో ఉత్కంఠ నెలకొంది జగిత్యాల పట్టణంలో గల 50 వార్డులకు జనరల్ బీసీ (బ్యాక్‌వర్డ్ క్లాస్) ఎస్సీ (షెడ్యూల్డ్ కాస్ట్) ఎస్టీ (షెడ్యూల్డ్ ట్రైబ్) కేటగిరీ లతో పాటు మహిళలకు రిజర్వేషన్ ఖరారు చేశారు ఈ సందర్భంగా జగిత్యాల మున్సిపల్ వార్డు రిజర్వేషన్ వివరాలు 1వ బిసి (మహిళ) 2వ వార్డు జనరల్ (మహిళ) 3వ వార్డు జనరల్ 4వ వార్డు బిసి 5వ వార్డు బిసి 6వ వార్డు బిసి 7వ వార్డు జనరల్ 8వ వార్డు జనరల్ 9వ వార్డు జనరల్ (మహిళ) 10వ వార్డు బిసి 11వ వార్డు ఎస్టి 12వ వార్డు జనరల్ 13వ వార్డు మహిళఅబశ్రీశ్రీ(జనరల్) 14వ వార్డు ఎస్సీ (మహిళ) 15వ వార్డు బ జనరల్ (మహిళ)16వ వార్డు ఎస్సీ 17వ వార్డు బీసీ 18వ వార్డు బిసి 19వ వార్డు బీసీ (మహిళ) 20వ వార్డు జనరల్ 21వ వార్డు జనరల్ (మహిళ) 22వ వార్డు జనరల్ 23వ వార్డు జనరల్ (మహిళ) 24వ వార్డు బీసీ (మహిళ) 25వ వార్డు బీసీ (మహిళ) 26వ వార్డు జనరల్ (మహిళ) 27వ వార్డు జనరల్ (మహిళ) 28వ వార్డు జనరల్ (మహిళ) 29వ వార్డు జనరల్ (మహిళ) 30వ వార్డు బీసీ (మహిళ) 31వ వార్డు బీసీ 32వ వార్డు ఎస్సీ (మహిళ) 33వ వార్డు బీసీ (మహిళ) 34వ వార్డు జనరల్ 35వ వార్డు బీసీ (మహిళ) 36 వార్డు బీసీ (మహిళ) 37 వ వార్డు బీసీ (మహిళ) 38వ వార్డు జనరల్ 39 వ వార్డు జనరల్ 40వ వార్డు బీసీ (మహిళ) 41వ వార్డు బీసీ 42 వార్డు ఎస్సీ 43వ వార్డు జనరల్ 44వ వార్డు జనరల్ (మహిళ) 45వ వార్డు జనరల్ (మహిళ) 46వ వార్డు బీసీ (మహిళ) 47వ వార్డు బీసీ 48వ వార్డు జనరల్ 49వ వార్డు జనరల్ 50వ వార్డు జనరల్ (మహిళ) రిజర్వేషన్ ఖరారుతో అభ్యర్థుల ఎంపిక రాజకీయ సమీకరణాలు కూటములపై పార్టీల్లో అంతర్గత చర్చలు ప్రారంభమయ్యాయి ముఖ్యంగా మహిళలకు అధికంగా కేటాయింపులు ఉండటంతో కొత్త ముఖాలకు అవకాశం దక్కే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు అలాగే జగిత్యాల మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని బిసి మహిళకు కేటాయించారు.

# దివ్యాంగులకు ప్రభుత్వం అండా....

**- దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలి....**
**- ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో పెద్ద మొత్తంలో దివ్యాంగులకు ఉపకార వేతనాల పంపిణీ...**
**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల జనవరి 17 (వుదయం ప్రతినిధి) దివ్యాంగులకు అవసరమైన స్కూటీలు బ్యాటరీ వాకర్స్ బ్యాటరీ సైకిల్స్ ల్యాప్ టాప్ 5జి ఫోన్ వంటి ఉపకరణాలను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పలువురు దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జగిత్యాల జిల్లాకు చెందిన ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్ షాదికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలనేదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు ఉచిత ఉపకారణాలు స్కూటీ లు బ్యాటరీ వాకర్స్ బ్యాటరీ సైకిల్ పంపిణీ వారి జీవితాల్లో మార్పు తీసుకొస్తుందని దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో ఎదగాలని కోరుకుంటున్నానన్నారు ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలుతున్నాయని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే లబ్ధి చేకూరేలా మరిన్ని ఉపకరణాలను త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు దివ్యాంగుల అవసరాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను రూపొందిస్తుందని తెలిపారు ఇందులో భాగంగా కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల కు 13 మెట్పల్లి 9 మల్లాపూర్ 15 ఇబ్రహీంపట్నం 4 ఉపకరణాలు రాగా అందులో 22 స్కూటీలు 7 బ్యాటరీ సైకిల్ 8 వీల్ చైర్ 3 ల్యాప్ టాప్ ఒక 5జి ఫోన్ వచ్చినట్లు జువ్వాడి కృష్ణారావు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు అజీజ్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్ నాయకులు రిజ్వాన్ పాషా చిట్యాల లక్ష్మీనారాయణ తెడ్డు విజయ్ వెంకటస్వామి వాసిద్ ముజ్జు దివ్యాంగుల జిల్లా ఉపాధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ రావు ముజ్జు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఉపకరణాలు పొందిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది...

**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల జనవరి 17 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలు దివ్యాంగుల ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ లతో కలిసి ముఖ్య అతిథిగా కార్యక్రమానికి విచ్చేసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సహకారంతో కులాంతర వివాహం చేసుకున్న 15 జంటలకు ఒక్కో జంటకు 2 లక్షల 50 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండ్లను మొత్తంగా 37 లక్షల 50 వేల రూపాయల విలువైన ఫిక్స్ డిపాజిట్ బాండ్లను లబ్ధిదారులకు అందజేశారు ప్రభుత్వం ప్రభుత్వం తరపున రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి పసుపు కుంకుమ తో చీరను కానుకగా అందివ్వడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ కులాంతర వివాహం చేసుకుని సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్న జంటలకు అభినందనలు తెలియజేస్తూ అన్యోన్యంగా జీవించాలని తెలిపారు మీరందరూ ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు త్వరలో మిగిలిన జంటలకు కూడా బాండ్లను అందిస్తామని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం అన్ని జిల్లాల్లో వృద్ధుల సంక్షేమం కోసం డే కేర్ సెంటర్లు దివ్యాంగుల కోసం దివ్యాంగుల పాఠశాలలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు అనంతరం ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిరుద్యోగ అభ్యర్థులకు కేంద్ర రాష్ట్ర ఉద్యోగాలకు సంబంధించిన ఐదు నెలల ఉచిత రెసిడెన్షియల్ శిక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజ గౌడ్ జిల్లా సంక్షేమ అధికారి బి నరేష్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె రాజకుమార్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిపో మేనేజర్కు మెమోరాండం సమర్పణ...



కోరుట్ల జనవరి 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల ఆర్టీసీ దగ్గర విశ్రాంత ఉద్యోగుల సారథి కమిటీ పిలుపుమేరకు కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ కు డిపో విశ్రాంత ఉద్యోగులు మెమోరాండం సమర్పించారు ప్రధాన సమస్యలపై 2017 పిఆర్సి ఏరియల్ చెల్లించాలని కార్మికులకు తక్షణమే పెన్షన్ ఇవ్వాలని పెన్షన్ రిజెక్ట్ అయిన కార్మికుల కు సరిచేసి డిమాండ్ లెటర్ పంపించాలని డిఫరెన్స్ ఏరియాను ఇప్పించాలని పలు సమస్యలపై రాష్ట్ర సారథి కమిటీ మేరకు డిపో మేనేజర్ కి మెమోరాండం సమర్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అధ్యక్షులు రాణా ప్రతాప్ ప్రభాకర్ కే లక్ష్మణ్ రాస భూమయ్య శేఖర్ అయ్యా ధనుంజయ సుమారు 50 మంది కార్మిక సోదరులు పాల్గొన్నారు జనవరి 21 బుధవారం రోజు భవన్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని సంఘ సభ్యులు తెలిపారు.

# అంబరాన్నంటిన బిజెపి సంబరాలు...

**- ముంబై బీఎంసీ ఎన్నికల్లో బిజెపి గెలుపు...**
**- కథలాపూర్ మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించిన బిజెపి నేతలు**



కోరుట్ల జనవరి 17 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ముంబై బిఎంసి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ విజయంతో చరిత్ర సృష్టించిన సందర్భంగా గెలుపు సంబరాలు నిర్వహించి టపాసులు పేల్చి మిఠాయి పంపిణి చేయడం జరిగింది ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి భారీ విజయం అందించిన ముంబై బిఎంసి ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు అలాగే రానున్న రోజుల్లో తెలంగాణాలో కూడా బీజేపీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తంచేశారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ నాయకులు నరెడ్ల రవి కథలాపూర్ మహేష్ బద్రి సత్యం జిల్లా సత్యం యాటకర్ల అశోక్ దండిక లింగం కాసోజీ ప్రతాప్ వొడ్డాటి సునీల్ ఆరే శివ వీరేందర్ రాజేష్ రవి నవీన్ ప్రసాద్ జలంధర్ సాయిరెడ్డి లింగమూర్తి కిషోర్ సాయి కమలాకర్ గంగాధర్ లక్ష్మి నర్సయ్య వినోద్ శ్రీకాంత్ నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తండ్రిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకు...



జగిత్యాల జనవరి 17 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మల్యాల మండలం మ్యాడంపేల్లి కి చెందిన ఏదులాపురం దామోదర్ అనే వృద్ధ తండ్రిని కొడుకు కోడలు ఇంట్లోంచి గెంటి వేయగా నెల రోజుల నుంచి బయటే ఉంటూ ఎవరో అన్నం పెడితే తింటూ పెట్టని నాడు పస్తులు ఉంటూ బయటనే పడుకుంటున్నాడు శనివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కార్యాలయానికి ఆ తండ్రి దామోదర్ వచ్చి జిల్లా అధ్యక్షులు ఆర్య అశోక్ కుమార్ ను ఆశ్రయించారు అనంతరం హరి అశోక్ కుమార్ సాయంతో జగిత్యాల ఆర్డీవో కు ఫిర్యాదు చేయగా వృద్ధుడి కొడుకు కోడలు పై వృద్ధుల పోషణ రక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు అనంతరం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఆ వృద్ధుడు తన గోడును విలేకరులకు విన్నవించుకున్నాడు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ జిల్లా ప్రతినిధులు వేల్మల ప్రకాష్ రావు నాయిని సంజీవ్ రావు హన్మంతరెడ్డి గౌరీశెట్టి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# మంజూరైనా అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి...

**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల జనవరి 17 (వుదయం ప్రతినిధి) కలెక్టరేట్ లోని మిని మీటింగ్ హాల్ లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వయోవృద్ధులు వికలాంగులు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను జగిత్యాల జిల్లా ధర్మపురి జగిత్యాల నియోజకవర్గం లకు మంజూరు కాబడిన యంగ్ ఇండియా స్కూల్ కు సంబంధించి మంజూరు కాబడిన యంగ్ ఇండియా స్కూల్స్ కు సంబంధించి టెండర్ ప్రక్రియ ప్రభుత్వం ద్వారా 200 కోట్ల చొప్పున 400 కోట్లు మంజూరు కాబడిన టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయాలని కోరారు ఇరిగేషన్ శాఖ వారికి చివరి ఆయకట్టు వరకు నీటిని అందించే విధంగా ప్రణాళికల రూపొందించాలని దానికి కావాల్సిన నిధులను సమకూరుస్తామని తెలిపారు జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలలో నగర అభివృద్ధి క్రింద మంజూరు కాబడిన నిధులు 15 కోట్ల చొప్పున మంజూరు చేయబడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని దానికి కావలసిన ఏజెన్సీ లను నియమించి పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అడిషనల్ కలెక్టర్ బి రాజా గౌడ్ లను కోరారు ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించి డిగ్రీ కళాశాల నూతన భవనం కొరకు మంజూరు కాబడిన నిధులను వినియోగించుకుంటూ వాటికి సంబంధించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్లాన్ లను నిర్మించి నిర్మాణం కొరకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ ఆర్డీవోలు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరారైన రిజర్వేషన్లు...

**- నేతల్లో నెలకొన్న ఉత్కంఠ..**
**- కోరుట్లలో మొదలైన రాజకీయ వేడి...**

కోరుట్ల జనవరి 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కీలకమైన వార్డు రిజర్వేషన్ జాబితాను అధికారులు శనివారం ఖరారు చేశారు ఈ జాబితా విడుదలతో పట్టణ రాజకీయాల్లో హడావిడి మొదలైంది ముఖ్యంగా మహిళలు బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు కేటాయించిన రిజర్వేషన్ల పై ఆశా వాహుల్లో ఉత్కంఠ నెలకొంది కోరుట్ల పట్టణంలో గల 33 వార్డులకు జనరల్ బీసీ (బ్యాక్‌వర్డ్ క్లాస్) ఎస్సీ (షెడ్యూల్డ్ కాస్ట్) ఎస్టీ (షెడ్యూల్డ్ ట్రైబ్) కేటగిరీ లతో పాటు మహిళలకు రిజర్వేషన్ ఖరారు చేశారు ఈ సందర్భంగా కోరుట్ల మున్సిపల్ వార్డు రిజర్వేషన్ వివరాలు 1వ వార్డు జనరల్ (మహిళ) 2వ వార్డు బీసీ (మహిళ) 3వ వార్డు ఎస్సీ 4వ వార్డు ఎస్సీ (మహిళ) 5వ వార్డు జనరల్ (మహిళ) 6వ వార్డు జనరల్ (మహిళ) 7వ వార్డు ఎస్టీ 8వ వార్డు జనరల్ 9వ వార్డు జనరల్ (మహిళ) 10వ వార్డు జనరల్ (మహిళ) 11వ వార్డు జనరల్ 12వ వార్డు బీసీ 13వ వార్డు బీసీ (మహిళ) 14వ వార్డు బీసీ (మహిళ) 15వ వార్డు బీసీ 16వ వార్డు ఎస్సీ 17వ వార్డు బీసీ 18వ వార్డు జనరల్ 19వ వార్డు -- జనరల్ 20వ వార్డు జనరల్ 21వ వార్డు బీసీ (మహిళ) 22వ వార్డు జనరల్ (మహిళ) 23వ వార్డు జనరల్ 24వ వార్డు జనరల్ (మహిళ) 25వ వార్డు బీసీ (మహిళ) 26వ వార్డు జనరల్ (మహిళ) 27వ వార్డు బీసీ 28వ వార్డు బీసీ 29వ వార్డు జనరల్ (మహిళ) 30వ వార్డు జనరల్ 31వ వార్డు బీసీ 32వ వార్డు జనరల్ 33వ వార్డు బీసీ (మహిళ) రిజర్వేషన్ ఖరారుతో అభ్యర్థుల ఎంపిక రాజకీయ సమీకరణాలు కూటములపై పార్టీల్లో అంతర్గత చర్చలు ప్రారంభమయ్యాయి ముఖ్యంగా మహిళలకు అధికంగా కేటాయింపులు ఉండటంతో కొత్త ముఖాలకు అవకాశం దక్కే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు అలాగే కోరుట్ల మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని ఓసి మహిళకు కేటాయించారు.

# ప్రొసీడింగ్ పత్రం అందజేత...

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల జనవరి 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బార్ అసోసియేషన్ బిల్డింగ్ లో పలు అభివృద్ధి పనుల నిమిత్తం భారత రాష్ట్ర సమితి పార్టీ రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి ద్వారా మంజూరైన 1 లక్ష 50 వేల రూపాయల విలువ గల ప్రోసిడింగ్ పత్రాన్ని శనివారం బార్ అసోసియేషన్ సభ్యులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరారైన రిజర్వేషన్లు... నెలకొన్న సందడి...

మెట్ పల్లి జనవరి 17 (వుదయం విలేఖరి) మెట్పల్లి మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కీలకమైన వార్డు రిజర్వేషన్ జాబితాను అధికారులు శనివారం ఖరారు చేశారు ఈ జాబితా విడుదలతో పట్టణ రాజకీయాల్లో హడావిడి మొదలైంది ముఖ్యంగా మహిళలు బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు కేటాయించిన రిజర్వేషన్ల పై ఆశా వాహుల్లో ఉత్కంఠ నెలకొంది మెట్పల్లి పట్టణంలో గల 26 వార్డులకు జనరల్ బీసీ (బ్యాక్‌వర్డ్ క్లాస్) ఎస్సీ (షెడ్యూల్డ్ కాస్ట్) ఎస్టీ (షెడ్యూల్డ్ ట్రైబ్) కేటగిరీ లతో పాటు మహిళలకు రిజర్వేషన్ ఖరారు చేశారు ఈ సందర్భంగా మెట్పల్లి మున్సిపల్ వార్డు రిజర్వేషన్ వివరాలు 1వ వార్డు జనరల్ 2వ వార్డు జనరల్ (మహిళ) 3వ వార్డు జనరల్ 4వ వార్డు ఎస్సీ 5వ వార్డు జనరల్ (మహిళ) 6వ వార్డు జనరల్ (మహిళ) 7వ వార్డు బీసీ (మహిళ) 8వ వార్డు జనరల్ (మహిళ) 9వ వార్డు బీసీ మహిళ 10వ వార్డు బిసి 11వ వార్డు బీసీ 12వ వార్డు బీసీ (మహిళ) 13వ వార్డు ఎస్సీ (మహిళ) 14వ వార్డు జనరల్ (మహిళ) 15వ వార్డు జనరల్ (మహిళ) 16వ వార్డు ఎస్సీ (మహిళ) 17వ వార్డు జనరల్ 18వ వార్డు జనరల్ (మహిళ) 19వ వార్డు బీసీ 20వ వార్డు బిసి 21వ వార్డు జనరల్ 22వ వార్డు ఎస్టి 23వ వార్డు జనరల్ 24వ వార్డు జనరల్ (మహిళ) 25వ వార్డు బీసీ (మహిళ) 26వ వార్డు బీసీ రిజర్వేషన్ ఖరారుతో అభ్యర్థుల ఎంపిక రాజకీయ సమీకరణాలు కూటములపై పార్టీల్లో అంతర్గత చర్చలు ప్రారంభమయ్యాయి ముఖ్యంగా మహిళలకు అధికంగా కేటాయింపులు ఉండటంతో కొత్త ముఖాలకు అవకాశం దక్కే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు అలాగే మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని ఓసి లకు కేటాయించారు.

# ఖరారైన మున్సిపల్ రిజర్వేషన్లు...

జగిత్యాల జనవరి 17 (వుదయం ప్రతినిధి) రాయికల్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కీలకమైన వార్డు రిజర్వేషన్ జాబితాను అధికారులు శనివారం ఖరారు చేశారు ఈ జాబితా విడుదలతో పట్టణ రాజకీయాల్లో హడావిడి మొదలైంది ముఖ్యంగా మహిళలు బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు కేటాయించిన రిజర్వేషన్ల పై ఆశా వాహుల్లో ఉత్కంఠ నెలకొంది కోరుట్ల పట్టణంలో గల 13 వార్డులకు జనరల్ బీసీ (బ్యాక్‌వర్డ్ క్లాస్) ఎస్సీ (షెడ్యూల్డ్ కాస్ట్) ఎస్టీ (షెడ్యూల్డ్ ట్రైబ్) కేటగిరీ లతో పాటు మహిళలకు రిజర్వేషన్ ఖరారు చేశారు ఈ సందర్భంగా రాయికల్ మున్సిపల్ వార్డు రిజర్వేషన్ వివరాలు 1వ వార్డు బీసీ (మహిళ) 2వ వార్డు బీసీ (జనరల్) 3వ వార్డు ఎస్టీ (జనరల్) 4వ వార్డు జనరల్ (మహిళ) 5వ వార్డు జనరల్ (మహిళ) 6వ వార్డు బీసీ (మహిళ) 7వ వార్డు బీసీ (జనరల్) 8వ వార్డు జనరల్ 9వ వార్డు జనరల్ (మహిళ) 10వ జనరల్ (మహిళ) 11వ ఎస్సీ (జనరల్) 12వ వార్డు జనరల్ రిజర్వేషన్ ఖరారుతో అభ్యర్థుల ఎంపిక రాజకీయ సమీకరణాలు కూటములపై పార్టీల్లో అంతర్గత చర్చలు ప్రారంభమయ్యాయి ముఖ్యంగా మహిళలకు అధికంగా కేటాయింపులు ఉండటంతో కొత్త ముఖాలకు అవకాశం దక్కే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు అలాగే రాయికల్ మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని ఓసి లకు కేటాయించారు.

# ప్రజలకు దగ్గరగా న్యాయ సేవలు అందించాలి

- వర్ధన్నపేటలో త్వరలో మున్సిఫ్ కోర్టు
- తాత్కాలిక భవన పరిశీలన పూర్తి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ, ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు



**వర్ధన్నపేట వుదయం ప్రతినిధి:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని పాత మున్సిపాలిటీ భవనాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నిర్మలా గీతాంబ తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు పరిశీలించారు. ప్రభుత్వం మంజూరు చేసిన మున్సిఫ్ కోర్టును తాత్కాలికంగా ఈ భవనంలో ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా, సకాలంలో అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్న చిన్న న్యాయ సమస్యల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే న్యాయం పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు.న్యాయ వ్యవస్థ ప్రజలకు మరింత దగ్గర కావడం ప్రజాస్వామ్యానికి బలమని, మున్సిఫ్ కోర్టు ఏర్పాటు వర్ధన్నపేట ప్రాంత అభివృద్ధిలో మరో కీలక ముందడుగుగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రక్రియకు సహకరించిన జిల్లా న్యాయ విభాగ అధికారులు,సంబంధిత ప్రభుత్వ అధికారులకు ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్, కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుధీర్, పోలీస్ ఎసిబి నర్సయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల వార్డు రిజర్వేషన్లు విడుదల

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, జనవరి 17 (వుదయం జిల్లా ప్రతినిధి) :** వర్ధన్నపేట నర్సంపేట మున్సిపాలిటీలకు సంబంధించిన వార్డు రిజర్వేషన్ల ప్రక్రియను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద మున్సిపల్ ఎన్నికల వార్డులకు డ్రా పద్ధతిలో రిజర్వేషన్లను కేటాయించారు.

**వర్ధన్నపేట మున్సిపాలిటీ (12 వార్డులు)**

ఎస్టీ : 2, 7, 8 (3)
ఎస్సీ : 1, 12 (2)
బీసీ : 11(1)
జనరల్ : 3, 4, 5, 6, 9, 10(6)

50 శాతం మహిళా రిజర్వేషన్ ప్రకారం 2, 4, 5, 9, 10, 12(6) వార్డులు మహిళలకు కేటాయించబడినట్లు తెలిపారు.

**నర్సంపేట మున్సిపాలిటీ (30 వార్డులు)**

ఎస్టీ (3) : 12, 13, 16
ఎస్సీ (4) : 5, 22, 23, 30
బీసీ (8) : 3, 8, 19, 24, 25, 27, 28, 29
జనరల్ (15) : 1, 2, 4, 6, 7, 9, 10, 11, 14, 15, 17, 18, 20, 21, 26

50 శాతం మహిళా రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిలో 12, 5, 23, 8, 25, 27, 28, 1, 2, 9, 11, 14, 18, 20, 26 (15)వార్డులను మహిళలకు కేటాయించినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, రిజర్వేషన్ల ప్రక్రియను నిబంధనల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, వీడియో గ్రాఫీ మధ్య లాటరీ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సుమ, వర్ధన్నపేట నర్సంపేట మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్‌తో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు

## ఎస్సై ముత్యం రాజేందర్



**రాయపర్తి వుదయం ప్రతినిధి:** జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు ఎస్సై ముత్యం రాజేందర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎం రాజేందర్ విద్యార్థులకు రోడ్డు భద్రత విషయంలో పాటించాల్సినటువంటి నియమాలు హెల్మెట్ ఉపయోగించి ద్వి చక్ర వాహనం నడపడం, కార్ సీట్ బెల్ట్ పెట్టుకోవడం, ద్విచక్ర వాహనంపై ఇద్దరు మాత్రమే ప్రయాణించడం, మద్యం సేవించి వాహనం నడపవదు మొదలగు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తూ ఇవి పాటించకుండా ప్రమాదాల పాలై మరణించిన సంఘటనలు తెలియపరుస్తూ ప్రతి విద్యార్థి తమ యొక్క తల్లిదండ్రులకు ఈ అవగాహన కలిగించి ప్రమాదాల పాలు కాకుండా తల్లిదండ్రులకు తెలుపమని జాగ్రత్తలు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన , డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మలత, ఉపాధ్యాయులు రాంరెడ్డి, ఆచార్య, సత్యనారాయణ, రఘు, శ్యాంసుందర్ శ్రీదేవి స్వామి, భోజ్యా నాయక్, శివకృష్ణ, అనితా రాణి, రాజు,రమ విద్యార్థులు పాల్గొన్నారు.

# అతివేగంగా వెళ్లే లారీ పట్టివేత

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 17(వుదయం జిల్లా ప్రతినిధి):** అతివేగంగా వెళ్లే లారీని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు మహాదేవపూర్ ఎస్సై కే పవన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు యాదాద్రి బోనగిరి జిల్లా, నారాయణపూర్ మండలం, మర్రి బాయ్ తండా గ్రామానికి చెందిన మెగావత్ రామ్ చరణ్ అనే లారీ డ్రైవర్ అతివేగంగా, ఆజాగ్రత్తగా హై స్పీడ్ తో, లారీని నడిపినందుకు అతడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ఇందిరమ్మ ఇంటికి ముగ్గు

**వరంగల్, జనవరి 17 (వుదయం జిల్లా ప్రతినిధి) :** వరంగల్ నగరంలోని 41వ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ పథకం లబ్ధిదారు శైదాది బేగం నివాసాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎండీ అయూబ్ ముగ్గు పోసి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పాలన సాగిస్తోందని తెలిపారు. హౌసింగ్ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషితో ఇందిరమ్మ వంటి గృహ నిర్మాణ పథకాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు, పేదల పక్షపాతి మంత్రి కొండా సురేఖ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందే విధంగా నిరంతరం కృషి చేస్తున్నారని అయూబ్ తెలిపారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి వుదయం ప్రతినిధి:** మండలం, మొరిపిరాల గ్రామానికి చెందిన నాలి సుగుణమ్మ, కోలన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజ్జి వెంకన్న తల్లి గజ్జి సోమక్క, మిట్టపల్లి జగన్నాథం, గాజుల కొమురయ్య, వంగాల జాన్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, సర్పంచులు పెద్దగోని నాగరాజ్, వంగాల ఎల్లమ్మ యాకయ్య కలిసి పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వీరి వెంట పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎం కృష్ణమాచార్యులు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ ,మండల నాయకులు రెంటాలా గోవర్ధన్ రేడ్డీ, మందాటి సుదర్శన్ రేడ్డి,బాలు నాయక్ తండా సర్పంచ్ భూక్యా సమ్మయ్య ,మండల పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మేరా కళ్యాణ్★,కొలన్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ మునిగాల శ్రీధర్, రాయపర్తి టౌన్ ఉపసర్పంచ్ మచ్చ రమేష్,భాస్కర్,యూత్ నాయకులు చెడుపాక వెంకట్ ,నేతవత్ అశోక్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ వార్డు సభ్యుని తల్లి మృతి

## మృతదేహంపై పూలమాల వేసిన మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు

**ఖానాపురం, జనవరి 17 (వుదయం ప్రతినిధి):** మండలంలోని ధర్మారావుపేట గ్రామ మాజీ వార్డు సభ్యుడు భాషబోయిన ఐలయ్య తల్లి భాషబోయిన వీరమ్మ (70) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్ మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి చేశారు. గ్రామ సర్పంచ్ మద్రాజు వెంకన్న, నాయకులు మేకల కుమారస్వామి, వెన్ను సమ్మయ్య, కత్తాల వెంకటేశ్వర్ రావు, పోతారాజు కర్ణాకర్, పెరమండ్ల సత్యం, సురేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

**ఖానాపురం, జనవరి 17 (వుదయం ప్రతినిధి):** మండలంలోని ధర్మారావుపేట గ్రామ కాకతీయ యూత్ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాకతీయ యూత్ అసోసియేషన్ కమిటీ బాధ్యులు తెలిపారు. కమిటీ నూతన అధ్యక్షుడు ఓడపెల్లి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి చేపూరి శరత్, ఉపాధ్యక్షుడు అలువాల భువన్, సహాయ కార్యదర్శి చిగుర్ల భరత్, కోశాధికారి ధోనికెల చంద్రప్రకాష్,గేమ్స్ సెక్రటరీ బుద్దె వెంకటేష్, ముఖ్య సలహాదారులు ఊరుగొండ శివ, లెంకలపల్లి కుమార్, మర్రిపెల్లి వెంకటేష్, లెంకలపల్లి రవి, కెళ్ళపు నవీన్, నాగెల్లి సందీప్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# గ్రామ అభివృద్ధి కోసమే గ్రామసభ

## సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య



**జయశంకర్ భూపాలపల్లి జనవరి 17(వుదయం జిల్లా ప్రతినిధి):** ఎడపల్లి గ్రామ అభివృద్ధి కోసమే గ్రామసభ నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య అన్నారు శనివారం మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామపంచాయతీ అవారణలో సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య అధ్యక్షతన గ్రామసభలో జరిగింది గ్రామ అభివృద్ధి, శానిటేషన్, తాగునీటి సమస్యలు, వెలుగు పథకాలు, విద్యా సదుపాయాలు, అంగన్‌వాడీ సేవలు, పశువైద్యం, రైతుల సంక్షేమం లాంటి కార్యక్రమాలు తదితర అంశాలపై ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు.ఈసందర్భంగా సర్పంచ్ మోతేనీలరాణి సాంబయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే మా లక్ష్యం అని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని దానిలో భాగంగానే గ్రామసభ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమలో పంచాయతీ కార్యదర్శి మహేష్,జీపీఓ బౌతు రాజశేఖర్ ,కరెంట్ లైన్ మెన్ షౌకత్ అలీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమంజరి,ఇంచార్జి ఫీల్డ్ అసిస్టెంట్ సల్ల రాజశేఖర్ ,ఉపాధ్యాయురాలు సింధు ప్రియా, జ్యోతి ,అంగన్వాడీ టీచర్లు కుమ్మరి జ్యోతి, కుమ్మరి లక్ష్మి ,సిఎ కుమ్మరి భారతి తోపాటు గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు పాల్గొన్నారు.

# చలో ఇందిరా పార్క్ పోస్టర్ ఆవిష్కరణ



**జయశంకర్ భూపాలపల్లి జనవరి 17(వుదయం జిల్లా ప్రతినిధి):** తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాల సాధనకై ఈనెల జనవరి 20న ఇందిరా పార్కు ధర్నా చౌక్ హైదరాబాదులో తలపెట్టిన తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్షను విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యమ కళాకారుల పోరు దీక్ష వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యమ కళాకారుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జన్నె యుగేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన కోసం తమ ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి తెలంగాణ సాధించుకున్నాం. అయినప్పటికీ ఉద్యమ కళాకారులకు ఎలాంటి ఉపాధి లేకుండా నిరాశ్రయులుగా, దీనస్థితిలో బతుకుతున్నారు.అన్నారు ఈ ప్రజా ప్రభుత్వంలో సాంస్కృతిక సారధిలో 1000 ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 20వ తేదీన తలపెట్టిన పోరు దీక్షను విజయవంతం చేయాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఉద్యమ కళాకారులందరూ మరియు 33 జిల్లాల కళాకారులందరూ ఈ పోరు దీక్షలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారులు సెగ్గెం శ్రావణ్ , ఏ. రాజేష్, జె.రాజా సదవాల్, ఎం మధుకర్, ఈ సమ్మరాజ్, జి రాజశేఖర్, కొనుకుంట్ల సంధ్యారాణి, తిక్క నిర్మల, జె రాజేశ్వరి, ఏ శోభ, మంద సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఐక్యతకు చిహ్నం..

## తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్



**రాయపర్తి (వుదయం ప్రతినిధి):** గ్రామీణ క్రీడలు గ్రామస్తులకు ఐక్యతకు విద్యార్థినీ విద్యార్థులకు చిహ్నమని మండల తహసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఎంపీడీవో గూగులోతు కిషన్ నాయక్ ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు.శనివారం ముఖ్యమంత్రి కప్ క్రీడలలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నుంచి బస్టాండ్ వరకు క్రీడాకారులు అధికారులు తహసిల్దార్, ఎంపీడీవో, ఎస్సై , ఎంఈఓ కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్, ఎంపీడీవో, ఎస్సై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం కప్పు క్రీడల ఉత్సవాల్లో భాగంగా గ్రామస్థాయి మండల, డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయిల వరకు ఆటల పోటీలు కొనసాగుతాయని తెలుపుతూ, ఇట్టి క్రీడాల పోటీలలో ఆసక్తి గల విద్యార్థులు యువత పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని మండల యువతకు విద్యార్థులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, ఫిజికల్ డైరెక్టర్స్ కొమ్ము శ్రీనివాస్, సమ్మయ్య, నరేష్, రమేష్, అన్వర్ , రామ్మూర్తి, పంచాయతీ కార్యదర్శులు క్రీడాకారులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 17(వుదయం జిల్లా ప్రతినిధి):** మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామంలో వార్డు సభ్యులు మారలేని రాజయ్య, మారవేణి మౌనిక రాజశేఖర్ ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడం లక్ష్యంగా తమ వంతుగా టీ షర్టులు సాయం చేసినట్లు పేర్కొన్నారు క్రీడాకారులు తమ లక్ష్యాలను ఉంచుకొని విద్యతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను

# అధికారులు సమన్వయంతో చేపట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రవి

**హనుమకొండ, జనవరి 17 (వుదయం జిల్లా ప్రతినిధి) :** గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని అదనపు కలెక్టర్ నెమురుగొమ్ముల రవి అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, అధికారులు, ఉద్యోగులకు ఉత్తమ సేవాపురస్కారాల విషయంలో ఉత్తమ సేవలు, పారామీటర్స్లో సాధించిన ప్రగతిని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై ప్రసంగ పాఠం తయారు చేసేందుకు నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. పోలీసు శాఖ, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్, కలెక్టరేట్ల వద్ద వేదిక డెకరేషన్, మార్చ్ ఫాస్ట్, స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, సీటింగ్ ఏర్పాట్లు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు బారికేడింగ్, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మెడికల్ క్యాంప్ ఏర్పాటు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు జనరేటర్ ఏర్పాటు, మున్సిపల్ శాఖచే విద్యుదీకరణ, త్రాగునీరు, శానిటేషన్, ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి.గణేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రవి, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రాథోడ్ రమేష్, జిల్లా పంచా యితీ అధికారి లక్ష్మి రమాకాంత్, విద్య, వైద్య, విద్యుత్, పోలీసు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక



**జయశంకర్ భూపాలపల్లి జనవరి 17(వుదయం జిల్లా ప్రతినిధి):** మహదేవపూర్ జడ్పీహెచ్ఎస్ బాలుర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పి.చిరంజీవి, బి.వినయ్ కుమార్ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ నెల 4వ తేదీన పెద్దపల్లి జిల్లాలోని ట్రినిటి పాఠశాల లో పెద్దపల్లి జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన చిరంజీవి తోపాటు వినయ కుమార్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ నెలలో 17వ తేదీ నుండి 20 వతేది వరకు మహబూబాబాద్ జిల్లాలో జరుగే ఖో ఖో టౌర్నమెంట్ లో పాల్గొంటారు అని అన్నారు రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయుల బృందం అభినందించినట్లు తెలిపారు.

# గ్రామ పంచాయతీ సామగ్రి అమ్మకం

- సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి ఇష్టా రాజ్యం
- వార్డు సభ్యుల ఆరోపణలు



**ఖానాపురం, జనవరి 17 (వుదయం ప్రతినిధి):** మండలంలోని కొత్తూరు గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలోని పాత సామాన్లను ఎలాంటి తీర్మానాలు లేకుండా కనీసం వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండా సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్, ఉపసర్పంచ్ ఆరే సంపత్ కుమార్, కార్యదర్శి పులి స్రవంతి ఏకపక్ష నిర్ణయాలతో అధికార పార్టీ అనే భావనతో గ్రామస్తులందరికీ సంబంధించిన గ్రామపంచాయతీలోని పాత సామాన్లను అమ్ముకోవడంపై బిఆర్ఎస్ పార్టీ చెందిన వార్డు సభ్యులు జేరిపోతుల అజయ్, మద్దూరి ఐలయ్య (బాబు), కోరే సప్నలు ఆరోపించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ ప్రజలతో ఎన్నుకోబడిన వార్డు సభ్యులకు కూడా సమాచారం ఇవ్వకుండా గ్రామ పంచాయతీలోని పాత ఫర్నిచర్ గాని ఇతర సామాన్లుగాని అమ్ముకోవడం ఎంతవరకు సమంజసమని వారు తెలుపుతూ, గ్రామాని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్లాలని గ్రామస్తులు మమ్మల్ని వార్డు సభ్యులుగా ఎన్నుకుంటే సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి మాకు కనీస సమాచార ఇవ్వకుండా ఇలాంటి పనులు చేయడం ఎంతవరకు సమంజసమని తెలుపుతూ, ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే ఇలాంటి సంఘటనలు ఏ గ్రామపంచాయతీలో పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికాలను కోరుతున్నట్లు వార్డు సభ్యులు తెలిపారు.

# నూతన సర్పంచ్ వెంకన్నకు ఘన సన్మానం

## ధర్మా పరపతి సంఘం ఆధ్వర్యంలో..



**ఖానాపురం, జనవరి 17(వుదయం ప్రతినిధి):** మండలంలోని ధర్మారావుపేట గ్రామ నూతన సర్పంచ్ మాద్రాజు వెంకన్నను ధర్మ పరపతి సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి బొకే అందించి ఘనంగా సన్మానించినట్లు ధర్మా పరపతి సంఘం తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ పరపతి సంఘం అధ్యక్షుడు కోదాటి మోహన్రావు, ఉపాధ్యక్షుడు సుంకర్నేని శరత్ బాబు, కార్యదర్శి తండ రమేష్, సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు పెంచాల సుబోధన్ రావు, మాజీ అధ్యక్షుడు కోరే శ్రీనివాస్, కమిటీ ముఖ్య సభ్యులు కన్నెబోయిన రమేష్, అటికే బీరయ్య, గంద్ర రాజు, చిడిమీళ్ల మోహన్ రెడ్డి, కోడిమల సురేష్, గుండా రవి తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి లో సర్పంచ్‌లకు శిక్షణ తరగతులు



**జయశంకర్ భూపాలపల్లి జనవరి 17(వుదయం జిల్లా ప్రతినిధి):** నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ లకు రేపటినుండి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రవీంద్రనాథ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు శిక్షణ తరగతులు జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర బాలికల వసతి గృహాల్లో ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతాయని తెలిపారు శిక్షణ తరగతులు మూడు విడతలుగా నిర్వహిస్తున్నట్లు మొదటి విడతగా జిల్లాలోని భూపాలపల్లి ఘన్పూర్ కొత్తపల్లి గోరిరేగొండ మహాదేవపూర్ రెండవ విడుద చిట్యాల మొగుళ్లపల్లి టేకుమట్ల కాటారం మూడో విడతగా మాహముత్తారం మల్హార్ పలిమెల మండలాల సర్పంచ్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు శిక్షణ తరగతులకు హాజరయ్యే సర్పంచులు తమ తమ ఆధార్ కార్డు ఆధార్ కార్డు లింక్ అయినా మొబైల్ నెంబర్ గల ఫోన్లు తమతో పాటు తీసుకు రావాలని తెలిపారు ఈ మేరకు మండలంలోని గ్రామాల కార్యదర్శులు తమ సర్పంచ్లు శిక్షణ తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## స్వంత ఖర్చులతో గుంతలను పూడ్చివేయించిన చింతరేవుల సర్పంచ్




**గద్వాల జనవరి 17 (వుదయం ప్రతినిధి)**

శనివారం ధరూర్ మండలంలోని జూరాల డ్యామ్ ఇందిరాగాంధీ విగ్రహం నుండి యమునోని పల్లె వరకు దాదాపు నాలుగు కిలోమీటర్ల మేర గుంతల మయం కావడంతో ప్రయాణికులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుండడం గమనించిన చింతరేవుల గ్రామ సర్పంచ్ రాజేష్ అయ్య తన స్వంత ఖర్చులతో గుంతల మయం వున్న రోడ్డును మట్టితో పూడ్చి వేయించారు. గ్రామ పంచాయితీకి ప్రభుత్వ నిధులు లేకున్నా స్వంత ఖర్చులతో రోడ్డును పునర్నిర్మాణం చేయడం వల్ల వాహనదారులు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ రాజేష్ కు అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో సి.రాజేష్ అయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాసులు, బిజెపి పార్టీ కార్యకర్తలు ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్, వార్డ్ మెంబర్ బీసన్న, నల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ టోర్నమెంట్ ర్యాలీ

**ఊర్కొండ న్యూస్ 16వుదయం ప్రతినిధి**



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం. మండల కేంద్రంలో ఈరోజు MPHS ఊర్కొండ యందు సీజన్ 2 చీఫ్ మినిస్టర్ కప్ ఆటలపోటీలకు సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థులు, యువత ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. ఈ పోటీల్లో పాల్గొనుటకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వాటి వివరాల కొరకు ఆయా గ్రామాల పాఠశాల ఉపాధ్యాయులను, వ్యాయామ టీచర్స్ ను సంప్రదించవచ్చు. గ్రామ స్థాయిలో ఈనెల తేది 17-1-2026 నుండి 22-1-2026 వరకు ఈ ఆటలుపోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి మండల స్థాయిలో తేది 28-1-2026 నుండి తేది 31-1-2026 వరకు ZPHS ఊర్కొండపేట యందు నిర్వహించడం జరుగుతుంది. మండల స్థాయిలో గెలుపొందిన వారిని జిల్లా స్థాయికి పంపించబడును. కావున మండల పరిధిలోని పాఠశాలల విద్యార్థులు, యువత పాల్గొనునట్లు విస్తృత ప్రచారం చేయుటకు ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులకు, ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీం, మండల విద్యాధికారి, శ్రీ కృష్ణదేవ్, సబ్ ఇన్స్పెక్టర్, శ్రీ రామస్వామి, HM, ఫిజికల్ డైరెక్టర్స్, PET లు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడుపాయల లో హెల్త్ క్యాంపు ఏర్పాటు




**(వుదయం ప్రతినిధి)పాపన్నపేట జనవరి:17**

ఆదివారం మాఘ అమావాస్య సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయానికి,మాఘ స్నానాలకు తరలి వచ్చే భక్తులకు వైద్యారోగ్య సదుపాయాలు సక్రమంగా అందించాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సిబ్బందికీ సూచించారు. ఏడుపాయలలో ఏర్పాటైనా ఆరోగ్య కేంద్రం లోని మాత్రాలను శనివారం పరిశీలించారు. మూడు రోజుల పాటు ఈ కేంద్రం నుండి రోగులకు వైద్య సేవలందిస్తామన్నారు.

## తీన్మార్ మల్లన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహదేవ్ ప్రసాద్ రాజు



**మేడిపల్లి వుదయం ప్రతినిధి జనవరి 17**

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కి ఆయన కార్యాలయం లో శనివారం సామాజిక కార్యకర్త మహదేవ్ ప్రసాద్ రాజు సీనియర్ పాత్రికేయులు బండారి రవీందర్ లు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి పూల మొక్కను బహుకరించారు. అనంతరం తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భం గా ఏర్పాటుచేసిన రక్తదానశిబిరంలో బండారి రవీందర్, మల్లన్న అభిమానులు అధిక సంఖ్యలో రక్తదానం చేశారు.

## పదవి విరమణ పొందిన హోంగార్డ్ కొమురయ్య...

### జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు...

**జగిత్యాల జనవరి 17 (వుదయం ప్రతినిధి)**



పోలీస్ శాఖలో గత 35 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న హోంగార్డ్ కొమురయ్య ను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రిజర్వు ఇన్స్పెక్టర్ సైదులు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహించి సేవలు మరువమన్నారు పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చనన్నారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బీమ్ రావు కానిస్టేబుల్ శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల వార్డు రిజర్వేషన్ల విడుదల – జిల్లా కలెక్టర్

**వరంగల్, జనవరి 17 (వుదయం జిల్లా ప్రతినిధి) :**




జిల్లాలోని వర్ధన్నపేట నర్సంపేట మున్సిపాలిటీలకు సంబంధించిన వార్డు రిజర్వేషన్ల ప్రక్రియను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మున్సిపల్ ఎన్నికల వార్డులకు డ్రా పద్ధతిలో రిజర్వేషన్లను కేటాయించారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ (12 వార్డులు)ఎస్టీ : 2, 7, 8 (3)ఎస్సీ : 1, 12 (2)బీసీ : 11(1)జనరల్ : 3, 4, 5, 6, 9, 10(6)50 శాతం మహిళా రిజర్వేషన్ ప్రకారం 2, 4, 5, 9, 10, 12(6) వార్డులు మహిళలకు కేటాయించబడినట్లు తెలిపారు.నర్సంపేట మున్సిపాలిటీ (30 వార్డులు)ఎస్టీ (3) : 12, 13, 16ఎస్సీ (4) : 5, 22, 23, 30బీసీ (8) : 3, 8, 19, 24, 25, 27, 28, 29జనరల్ (15) : 1, 2, 4, 6, 7, 9, 10, 11, 14, 15, 17, 18, 20, 21, 2650 శాతం మహిళా రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిలో 12, 5, 23, 8, 25, 27, 28, 1, 2, 9, 11, 14, 18, 20, 26 (15)వార్డులను మహిళలకు కేటాయించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, రిజర్వేషన్ల ప్రక్రియను నిబంధనల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, వీడియో గ్రాఫీ మధ్య లాటరీ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సుమ, వర్ధన్నపేట నర్సంపేట మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్‌తో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దౌలాపూర్ గ్రామ ప్రాంతంలో చిరుత పులి సంచారం

### పులి పాదముద్రలను గుర్తించిన గజ్వేల్ ఫారెస్ట్ ఆఫీసర్

**జగదేవపూర్, జనవరి 17 (వుదయం ప్రతినిధి)**



బల్జగూడెం, తీగుల్ ప్రాంతల నుండి కెనాల్ కాలువ వైపు చిరుతపులి నబీ నగర్ పంట చేనుల నుండి దౌలాపూర్ గ్రామ ప్రాంతంలో పులి సంచారం...సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో శనివారం సంజీవరెడ్డి ఆయిల్ ఫామ్ బాట వైపు గా రమణారెడ్డి బావి పొలం పక్కన దారి ట్రాన్స్ఫారం వద్ద బాటలో పులి పాద ముద్రలు చిలుకూరి రామ్ రెడ్డి తెల్లవారుజామున గేదెల కోసం వెళ్తుండగా పులి పాద ముద్రలను గమనించి గ్రామ సర్పంచ్ కృష్ణకు సమాచారం ఇవ్వగా గ్రామస్థుల తో పాటు వారు అక్కడికి చేరుకొని పులి ముద్రలను చూసి వెంటనే జగదేవపూర్ ఫారెస్ట్ ఆఫీసర్ మహేష్ కు ఫోన్ చేయగా గ్రామానికి చేరుకొని పులి పాద ముద్రలను గుర్తించారు. పంట పొలాలకు వెళుతున్న రైతులకు, గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం పులి కరందానం వంపు రోడ్డు తిరుమల చెరువు దాటి ఇంద్రనగరం, గంధంమల్ల, బేగంపేట శివారు రైతుల పంట పొలాల్లో రాత్రిలో పులి సంచారం చేసినట్లు గ్రామస్తుల సహకారంతో పులి పాదముద్రలు గుర్తించిన అక్కడి ఫారెస్ట్ ఆఫీసర్లు.

## 20న టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా సమావేశం

**హైదరాబాద్ వుదయం ప్రతినిధి జనవరి 17:**




తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) హైదరాబాద్ జిల్లాస్థాయి సమావేశం ఈనెల 20 వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు రాంనగర్ లోని రాజ్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లో మాదిరిగా హైదరాబాద్ జిల్లాలోఫెడరేషన్ కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని, ఇందులో భాగంగా ఇటీవల హైదరాబాద్ లో పనిచేస్తున్న అనేక మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో సమాలోచన చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 20న జరిగే సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, పలువురు హైదరాబాద్ సీనియర్ జర్నలిస్టులు పాల్గొంటారని,ఈ సందర్భంగా జిల్లా అడ్ హక్ కమిటీ వేయడం జరుగుతుందని తెలిపారు. సభ్యత్వ నమోదు అనంతరం జిల్లా మహాసభ, నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని మామిడి సోమయ్య తెలిపారు. హైదరాబాద్ లో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈ సమావేశంలో పాల్గొని టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే.. పశ్చిమ్ బెంగాల్ అభివృద్ధి సాధ్యం

### జూట్ రైతులకు మరింత ప్రోత్సాహం, గ్యారెంటీ :ప్రధాని నరేంద్ర మోడీ

**పశ్చిమ బెంగాల్ జనవరి 17**



డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే.. పశ్చిమ్ బెంగాల్ అభివృద్ధి సాధ్యం అని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. అసోం, పశ్చిమ్ బెంగాల్ కు పూర్వ గౌరవం సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా మోడీ పశ్చిమ బెంగాల్ లో ప్రసంగించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలున్నాయని తెలియజేశారు. జూట్ పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఈ సారి పశ్చిమ బెంగాల్ లో బిజెపి గెలుస్తుందని, అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తుందని అన్నారు. జూట్ రైతులకు మరింత ప్రోత్సాహం, గ్యారెంటీ ఇస్తున్నానని.. జనపనారకు ఇచ్చే మద్దతు ధరను రెండింతలు చేశామని మోడీ పేర్కొన్నారు. 11 ఏళ్లుగా జనపనార రైతులను ఆదుకుంటున్నామని, టిఎంసి పాలనలో ప్రజల ఆస్తులు, ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మమత బెనర్జీ ప్రభుత్వం అక్రమ వలసలను ప్రోత్సహిస్తోందని, అక్రమంగా వలస వచ్చిన ప్రతి ఒక్కరినీ వెనక్కి పంపాలని అధికారులకు సూచించారు. బెంగాల్ ప్రజల రక్షణ కోసం తాము నిలబడతామని, అక్రమ చొరబాటుదారుల విష యంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పొరు గు దేశాల్లో హిందువులపై దాడులు జ రుగుతున్నాయ ని, పొరుగు దేశాల్లోని హిందూ శరణార్థులకు మనం రక్షణ కల్పిస్తున్నామని అన్నారు. శరణార్థుల కోసమే పౌరసత్వ సవరణ చట్టం తెచ్చామని, మీరు వేసే ఒక్క ఓటు పశ్చిమ బెంగాల్ తలరాతను మారుస్తుందని జోస్యం చెప్పారు. మీరు బిజెపికి ఓటు వేస్తే పశ్చిమబెంగాల్ కు పూర్వ వైభవం వస్తుందని మోడీ స్పష్టం చేశారు.

## బంగ్లాదేశ్‌లో దారుణం.. మరో హిందువు హత్య

**న్యూఢిల్లీ జనవరి 17**

బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. తాజాగా మరో హిందువును కారుతో తొక్కించి మరీ దారుణంగా హత్య చేశారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. మీడియా కథనాల ప్రకారం రాజ్‌బరిలోని కరీం ఫిల్లింగ్ స్టేషన్‌లో రిపోన్ సాహా (30) పనిచేస్తున్నాడు. శుక్రవారం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బిఎన్‌పి) రాజ్‌బరి జిల్లా యూనిట్ మాజీ కోశాధికారి అబుల్ హషేమ్ పెట్రోల్ కోసం వచ్చాడు. పెట్రోల్ కొట్టించుకున్నాక డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించాడు. రిపోన్ డబ్బు ఇవ్వాల్సిందిగా హషేమ్‌ను అడగ్గా అతడిపైకి కారుతో దూసుకెళ్లాడు. కారు తనపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాల పాలైన రిపోన్ మృతి చెందాడు.
దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అబుల్ హషేమ్‌ను, అతడి కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గ్రామపంచాయతీ తీర్మానాం లేకుండా జిపి సామాన్లు అమ్మకం

**ఖానాపురం, జనవరి 17 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని కొత్తూరు గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలోని పాత సామాన్లను ఎలాంటి తీర్మానాలు లేకుండా కనీసం వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండా సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్, ఉపసర్పంచ్ ఆరే సంపత్ కుమార్, కార్యదర్శి పులి స్రవంతి ఏకపక్ష నిర్ణయాలతో అధికార పార్టీ అనే భావనతో గ్రామస్తులందరికీ సంబంధించిన గ్రామపంచాయతీలోని పాత సామాన్లను అమ్ముకోవడంపై బిఆర్ఎస్ పార్టీ చెందిన వార్డు సభ్యులు జేరిపోతుల అజయ్, మద్దూరి ఐలయ్య (బాబు), కోరే సప్నలు ఆరోపించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ ప్రజలతో ఎన్నుకోబడిన వార్డు సభ్యులకు కూడా సమాచారం ఇవ్వకుండా గ్రామపంచాయతీలోని పాత ఫర్నిచర్ గాని ఇతర సామాన్లు గాని అమ్ముకోవడం ఎంతవరకు సమంజసమని వారు తెలుపుతూ, గ్రామాని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్లాలని గ్రామస్తులు మమ్మల్ని వార్డు సభ్యులుగా ఎన్నుకుంటే సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి మాకు కనీస సమాచార ఇవ్వకుండా ఇలాంటి పనులు చేయడం ఎంతవరకు సమంజసమని తెలుపుతూ, ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే ఇలాంటి సంఘటనలు ఏ గ్రామపంచాయతీలో పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికాలను కోరుతున్నట్లు వార్డు సభ్యులు తెలిపారు. ఇట్టి విషయమై గ్రామ కార్యదర్శిని వివరణ కోరగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

## ప్రజాజ్యోతి దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఏసిపి

**జైపూర్, జనవరి 17(వుదయం విలేకరి)**




జైపూర్ మండల కేంద్రంలో ప్రజాజ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా తన కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాజ్యోతి దినపత్రిక నిర్వాహకులను అభినందించారు. ప్రజల సమస్యలను వెలికి తీసి నిజాయితీగా రాయడంలో పత్రికలు ఎంతో శ్రమిస్తున్నాయని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ప్రభుత్వానికి తెలియజేయడంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ప్రజాజ్యోతి వంటి పత్రికలు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిలా పనిచేస్తూ, ప్రజల గొంతుకగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజల సమస్యలను సేకరించి ప్రభుత్వానికి తెలియజేయడం ద్వారా పరిష్కార దిశగా ముందుకు తీసుకెళ్లడంలో మీడియా కీలక బాధ్యత వహిస్తోందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జైపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరుణాకర్, దుర్గయ్య, సాయిబాబా పాల్గొన్నారు.

## పాలకులూ.. ఇది వార్డ్ అంటారా.. ప్రథమ వార్డులో పరమ చండాలం..




ఒకవైపు పురపాలిక ఎన్నికల కోసం ఆర్భాటం.. మరోవైపు దుర్గంధరహిత షాద్ నగర్ అంటూ ప్రచారం.. కానీ ఇదంతా ఉత్తుత్తి ఆరాటమేనని ఇక్కడి మొదటి వార్డును చూస్తేనే తెలిసిపోతుంది.. ఎక్కడ చూసినా చనిపోయిన జంతువుల కళేబరాలు.. విద్యుత్ పరికరాలు.. కళేబరాల కాల్చివేతలు.. విపరీతమైన పొగ కాలుష్యం.. పచ్చని పంట పొలాల మధ్య అమానుషం.. ఇది ప్రకృతి పర్యావరణానికి చేటు తెచ్చే అంశం.. అయినా ప్రభుత్వ శాఖలలో అదే నిర్లక్ష్యం.. షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఫరూక్ నగర్ మండల కేంద్రం శివారులో కనిపించే దారుణం ఇది. పాలకులు, అధికారుల నిర్లక్ష్యాన్ని కళ్ళకు కట్టి ఈ దారుణాన్ని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు సైతం ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఒక్కసారి ఇక్కడ పరిస్థితిని పరిశీలిస్తే.. ఇది దారుణం.. మండల కేంద్రం శివారులో ఒకటో వార్డులో వెంకటేశ్వర వెంచర్ వద్ద గోమాతతో పాటు, ఇతర పశువుల కళేబరాలనుంచి ఇస్తారాజ్యంగా దహనకాండ కొనసాగుతోంది. దీనికి తోడు పాత ఇనుప సామాగ్రి, కేబుల్ వైర్లు, ప్రమాదకరమైన ప్లాస్టిక్ వస్తువులను కాల్చి పారేస్తుండడంతో విపరీతమైన కాలుష్యపు పొగ చుట్టుముట్టు పంట పొలాలను నాశనం చేస్తుంది. మండల కేంద్ర వాసులకు కూడా ఇది ప్రమాదకరమైన పరిస్థితులను తీసుకొస్తుంది. అంతేకాకుండా దీనివల్ల సమీప బొబ్బిలి చెరువు తోపాటు ఇతర చెరువులకు కూడా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. దీనిపై వరుస కథనాలు వస్తున్న పాలకులు మాత్రం ఇప్పటిదాకా ఎలాంటి స్పందన చూపించలేదు. కళ్ళ ముందే ఇంత దారుణం జరుగుతున్నప్పటికీ పాలకుల్లో స్పందన లేదు. ఒకటవ వార్డు ప్రజలు తీగ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే మున్సిపల్ ఎన్నికలను బహిష్కరిస్తామని వారు హెచ్చరించారు. ఈ కథంగంపై మున్సిపాలిటీ కార్యాలయానికి, పోలీసు శాఖకు ఇప్పటికే ఫిర్యాదులు అందడం, కేసులు నమోదు చేయడం జరిగిన తిరిగి అదే పునరావృతం అవుతుంది. దీనిపై అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాల్సిన అవసరం ఉంది. ఇంత దారుణం ఎక్కడా చూడలేదు.. మాజీ ఎమ్మె ల్యే బక్కని నర్సింహులు పట్టణ శివారులో బహిరంగంగా ఇలా కాలుష్యాన్ని వెళ్ళగక్కడం అత్యంత దారుణమని, ఇలాంటి పరిస్థితిని ఎక్కడా చూడలేదని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు అన్నారు. శనివారం ఒకటవ వార్డులో కాలుష్యం వెలువడుతున్న ప్రాంతాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ కలపరాలను ఇష్టారాజ్యంగా వదిలేయడం వల్ల వాటిని కుక్కలు తిని పిచ్చి పట్టి జనాలను కరిచే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కాలుష్యం వల్ల బొబ్బిలి చెరువుతో పాటు దానికి అనుబంధంగా ఉండే లింగారెడ్డి కూడా చెరువులు గుడా కలుషితమయ్యే అవకాశం ఉందని ఆరోపించారు. దీనిపై కమిషనర్ కు, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమస్యపై కేవలం మున్సిపాలిటీ మాత్రమే కాకుండా, పోలీసు శాఖ, రెవిన్యూ శాఖ కూడా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఇంత పెద్ద ఎత్తున కేబుల్ ఎలా వస్తుందో విద్యుత్ శాఖ కూడా విచారణ చేయాలని పేర్కొన్నారు. అసలు గాలి పీల్చే అవకాశం కూడా లేకుండా చేసి జనాలను పీడించడం సరికాదన్నారు. ఇలాగే కొనసాగితే హైదరాబాద్, షాద్ నగర్ ప్రాంతాలు ఒక ఢిల్లీ తరహా లో కాలుష్య కేంద్రాలుగా మారుతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న ఈ పరిస్థితిపై జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేసిన స్పందించకపోవడం శోచనీయమన్నారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా మురుగనీటిని బాగు చేసేలా ఒక ప్లాంట్ ద్వారా మురుగు నీటిని శుభ్రం చేసే కార్యక్రమాన్ని పురపాలక చేపడితే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ ఎంపీపీ చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సాయికృష్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గృహ జ్యోతిని సద్వినియోగం చేసుకోండి...

### 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బలిజ రాజారెడ్డి

**కోరుట్ల జనవరి 17 (వుదయం ప్రతినిధి)**



కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న గృహ జ్యోతి పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ 16వ వార్డు ఇన్చార్జి బలిజ రాజారెడ్డి తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 200 యూనిట్ల వరకు వినియోగం ఉన్న ప్రతి ఒక్కరికి గృహ జ్యోతి పథకం కింద కరెంటు బిల్లును మాఫీ చేసి ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. వార్డులో అర్హులు ఉంటే ఇప్పటికీ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన కోరారు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు ల సహకారంతో అర్హులందరికీ ఉచిత విద్యుత్ అందేలా కృషి చేస్తానన్నారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఉచిత విద్యుత్తు వినియోదారులకు శుభాకాంక్షలు
తెలుపుతూ రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న శుభాకాంక్షలు పత్రాలను శనివారం విద్యుత్ అధికారులు వినియోగదారులకు అందజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.